సాదాసీదాగా అమీన్‌పూర్ మున్సిపల్ సమావేశం

అమీన్‌పూర్, నవంబర్ 22, ప్రభాతవార్త: అమీన్‌పూర్ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాదారణ సమావేశంలో వైస్ చైర్మన్ నరసింహగౌడ్, వార్డు, కోఆప్షన్ సభ్యులు పాల్గొని ఎజెండాలో పొందుపరిచిన అంశాలను అన్నింటిని తీర్మానించి ఆమోదించారు. వివిధ అభివృద్ధి పనులు, మెయింటెనెన్స్ కింద రూ. 4.5కోట్ల ప్రతిపాదనతో పనులు చేపట్టుటకు ఆమోదించారు. కౌన్సిల్ సభ్యుల వార్డులలో ఉన్న విద్యుత్ యుజిడి నీటి సరఫరా పైప్‌లైన్ల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చి చర్చించడంతో ఆయన వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత తనతో పాటు కౌన్సిల్ సభ్యులు అందరికి ఉన్నందున తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంట వెంటనే పరిష్కరించుటకు కృషి చేయవలసిందిగా చైర్మన్ కౌన్సిల్ సభ్యులకు కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ దశరథ్, వెంకటరమణ, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎచ్ఎండబ్ల్యుఎస్ శంకర్, మున్సిపల్ ఎఈ ప్రవీణ్, మున్సిపల్ ఆర్ఓ వెంకటరామయ్య విద్యుత్ ఎఈ మణికంఠ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కిన రైతు.. ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్‌చల్

కొల్చారం, నవంబర్22 ప్రభాతవార్త: పోడు భూముల సర్వే జాబితాలో పేరురాలేదని మనస్తాపంతో ఓ రైతు వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్‌చల్ చేశాడు. కొల్చారం మండలం కొంగోడ్ గ్రామంలో పోడు భూములకు పట్టాలు అందించేందుకు మంగళవారం సర్పంచి కుకునూరి మంజులసత్యనారాయణగౌడ్ అధ్యక్షతన పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన రైతు దామరాంచ దేవదాసు కొంత కాలంగా సాగు చేసుకుంటున్న అటవీభూమికి సంబంధించిన వివరాలు జాబితాలో రాకపోవడంతో అధికారులతో గ్రామసభలో వాగ్వాధానికి దిగాడు. పంచాయితీ సెక్రటరీ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయితీ ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్‌చల్ చేశాడు. అక్కడే ఉన్న ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ రైతు దేవదాసుకు నీ భూమి సమస్య పరిష్కరిస్తామని సముదాయించి వాటర్ ట్యాంక్ పైనుండి క్రిందికి దించారు. దీంతో గ్రామసభలో ఉన్న రైతులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

వినియోగదారుల సౌకర్యార్థం

బిఐఎస్ సీఏఆర్ఈ యాప్

-అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

మెదక్ అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త: వినియోగదారుల సౌకర్యార్థం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ బీఐఎస్ సీఏఆర్ఈ యాప్‌ను రూపొందించిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత జాతీయ ప్రమాణాల సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ప్రకారం ఎలక్ట్రికల్ ఉత్పతుత్తలకు ఐఎస్ఐ మార్క్ రిజిస్ట్రేషన్, మేనేజిమెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ పొంది ఉండాలన్నారు. అలాగే బంగారు, వెండి ఆభరణాలకు హాల్ మార్కింగ్ పొంది ఉండాలని చెప్పారు. ఇందులో బీఐఎస్ వారు ఐఎస్ఐ మార్క్ ఉన్న వస్తువుల ప్రామాణికతను తెలుసుకోవడానికి, హాల్‌మార్క్‌గల అభరణాల ప్రామాణికతను తెలుసుకోవడానికి బీఎస్ఐ సీఏఆర్ఈ ఆప్‌ను రూపొందించిందని అన్నారు. ప్లేస్టోర్ నుండి ఈయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పై వాటితో పాటు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ ఉండవలసిన ఉత్పత్తుల వివరాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ప్రమాణికత తదితర వివరాలను తెలుసుకోవచ్చని ప్రతిమసింగ్ తెలిపారు. ఉత్పత్తిలో నాణ్యతా లోపం లేదా ఐఎస్ఐ చిహ్నం దుర్వినియోగం పైన, అదనపు సమాచారం కోసం హెచ్‌వైబీవోఅట్‌దిరేట్‌బీఐఎస్.జీవోవీ.ఇన్ మెయిల్ ద్వారా కోరవచ్చని ఆమె తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాల క్రింద ఉత్పత్తుల సేకరణ, సేకరణ ప్రక్రియలో బీఎస్ఐ ప్రమాణికతలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సిబ్బందికి, అధికారులకు సూచించారు.

రసాభాసగా టేక్మాల్ మండల సమావేశం

ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు

టేక్మాల్, నవంబరు 22, ప్రభాతవార్త: టేక్మాల్ మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా జరిగింది. మూడునెలలకోమారు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న అధ్యక్షత వహించారు. కోరం లేకుండా సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని టేక్మాల్ జడ్పీటీసీ సరోజ, ఎంపిటీసీ నిమ్మవాణి, కోరంపల్లి ఎంపిటీసీ హన్మంతు, తంప్లూర్ ఎంపిటీసీ భూమయ్య, మండల కోప్షన్ సభ్యులు మజర్‌లు ఎంపిడిఓ లక్ష్మీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశం తూ తూ మాత్రంగా ముగించారు. కార్యాలయం ముందు ఎంపిటీసీలు, కాంగ్రెస్ నాయకులు బైటాహించి, ఎంపిడిఓ, ఎంపిపికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఇష్టానుసారంగా పనులుచేస్తూ బిల్లులు కాజేస్తున్నారని ఆరోపించారు. ఎంపిపి సభ్యుల తీర్మాణాలు లేకుండా ఇష్టరాజ్యంగా పాలన చేస్తున్నరంటూ సభ్యులు మండి పడ్డారు. కొంత సేపు కార్యాలయం ఆవరణంలో ఉద్రిక్తత వాతవారణం నెలకొంది. మండల కాంగ్రెస్ నాయకులు ఎంపిపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సమావేశ భవనం లోకి వెళ్లే క్రమంలో పెద్ద ఎత్తున ఆరుపులు కేకలు చేయడంతో ఎం జరుగుతుందోనన్న పరిస్థితి ఏర్పడింది. టీఆర్ఎస్ నాయకులు కూడ అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తత నెలకొంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఎంపిపి నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వీళ్ల ఆంధోళనకు అర్థం లేదని తమ ఉనికిని చాటుకునేందుకు ఇలా చేస్తున్నరంటూ కొందరు టీఆర్ఎస్ నాయకులు అనడం వినిపించింది.

డిఎల్పీవో ఆకస్మిక పర్యటన

పలు గ్రామపంచాయతీల రికార్డుల పరిశీలన

నిజాంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాలలో డిఎల్పీవో రాజేంద్రప్రసాద్ మంగళవారం నాడు ఆకస్మికంగా పర్యటించారు. ఈ మేరకు ఆయన రజాక్‌పల్లి, చల్మెడ గ్రామపంచాయతీలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం పల్లె ప్రకృతి వనాలను, నర్సరీలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

సబ్ కోర్టు, జిల్లా కోర్టు మంజూరు చేయాలి

-ప్రజా సంఘాల డిమాండ్

గజ్వేల్, నవంబరు 22 (ప్రభాతవార్త): గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధిరాజు ఆధ్వర్యంలో గత 11 రోజుల నుండి గజ్వేల్‌కు సబ్ కోర్టు మరియు జిల్లా కోర్టు మంజూరు చేయాలని వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు మన్నె కృపానందం, అంబేద్కర్ సంఘం నాయకుడు ఏలూరు యాదగిరిలు న్యాయవాదుల రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్‌లో జిల్లా కోర్టు, సబ్‌కోర్టు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గజ్వేల్ పట్టణం అన్ని రంగాలలో ముందుందని, నూతన న్యాయ స్థానం నిర్మాణానికి నిధులు ఎందుకు కేటాయించడంలేదో అర్థం కావడంలేదన్నారు. న్యాయవాదులు చేస్తున్న దీక్షకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల రిలే నిరాహారదీక్ష

గజ్వేల్ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సాధన కొరకు న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష రెండవ రోజుకు చేరుకుంది. రిలే నిరాహారదీక్షకు వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు బిజెపి నాయకులు సంఘీభావం తెలుపుతున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధిరాజు మాట్లాడుతూ సబ్‌కోర్టు మరియు జిల్లా కోర్టు మంజూరు చేసే వరకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామన్నారు. వెంటనే ప్రభుత్వం గజ్వేల్‌లో నూతన కోర్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహారదీక్ష ఈనెల 26 వరకు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బాలముకుందరెడ్డి, కాళిప్రసాద్, గడీల శ్రీనివాస్, ఎన్నెల్లి స్వామి, హరికృష్ణ, అరుణ్‌కుమార్, నర్సింలు, సుదర్శన్, నరేష్‌చారి, అబ్దుల్ గఫార్, ఎల్లంరాజు, రామకృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

రిలేదీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

నేషనల్ హైవే పనులు వేగంగా జరగాలి

ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు నేషనల్ హైవే-765 డీజీ నిర్మాణ పనులు జనగామ-సిరిసిల్ల హైవే రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ఆర్థిఖ, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ డీఈ మోహన్, అర్డీఓలు అనంతరెడ్డి, విజయేందర్‌రెడ్డి, అర్‌అండ్‌బి అధికారులతో కలిసి హైవే రోడ్డు నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రహదారి నిర్మాణం కోసం అటవీశాఖ అభ్యంతరాలు వారంరోజుల్లో పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులను అదేశించారు. నేషనల్ రహదారి మీదుగా 12 చోట్ల ఇరిగేషన్ కాల్వలు క్రాసింగ్స్ వస్తున్న క్రమంలో వాటిలో ఇరిగేషి, నేషనల్ హైవే అధికారులు సంయుక్తగా పరిశీలించి ఆయా ప్రాంతాలను గుర్తించి రహదారి నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. తాగు నీటి పైపులైనకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. జనగామ నుంచి సిద్దిపేట మీదుగా నేషనల్ హైవే రహదారి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలన్నారు. చేర్యాల నుంచి దుద్దెడ మధ్య రోడ్డు పూర్తిగా చెడిపోయిందని యుద్ధప్రాతిపదికన రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను అదేశించారు. హన్మకొండ, సిద్దిపేట, మెదక్ జిల్లాల మీదుగా 137.6 కిలో మీటర్ల మేర సాగు హైవే నిర్మాణాన్ని రెండు ప్యాకేజీలుగా విభజించారని ఎల్కతుర్తి నుంచి సిద్దిపేటకు 64 కిలోమీటర్లు రెండవ ప్యాకేజీగా సిద్దిపేట నుంచి మెదక్ వరకూ 69 కిలో మీటర్లు మొదటి ప్యాకేజీగా సిద్దిపేట జిల్లాలో దాదాపుగా 80 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే అలాగే జనగామ జిల్లా నుంచి చేర్యాల, సిద్దిపేట మీదుగా సిరిసిల్ల వరకూ 105 కిలో మీటర్ల మేర నేషనల్ హైవేపై సాగుతున్న రహదారి నిర్మాణ అంశాలపై అధికారులతో చర్చించారు. సమీక్షాలో అర్‌అండ్‌బి, అటవీ, అర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, రెవెన్యూశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగులతో ఊరట

పేదలకు అర్థికంగా ఇబ్బందులు రాకుండా మంచి చూపు ఉండాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ కంటి వెలుగు అమలు చేస్తున్నారని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉడతాభక్తిగా సాయంగా ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామాల్లో, పట్టణాల్లో వృద్ధులు కంటి చూపు సమస్యలు ఎదుర్కొంటున్నారన మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా శిబిరాలు నిర్వహించి 3250 మందిని గుర్తించి 1300 మందికి కంటి అపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్సలు చేయించకున్న బాధితులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

ధరణి మాడ్యూల్స్‌లో అప్లికేషన్స్ అప్‌లోడ్ చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 22, ప్రభాతవార్త: మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ధరణి మాడ్యుల్స్‌లో ఏఏ ఆప్షన్స్ ఉన్నవి, ఆయా ఆప్షన్‌కు సంబంధించి దరఖాస్తుదారు దరఖాస్తుతో పాటు అప్లోడ్ చేయాల్సిన డాక్యుమెంట్స్ తదితర అంశాలపై విఎల్ఈలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధరణి మ్యాడుల్స్‌లో ఉన్న ఆప్షన్స్, మ్యూటేశన్, సక్సేషన్ నాలా, మిస్సింగ్ సర్వే నెంబర్, ల్యాండ్ నేచర్ కరక్షన్న, అప్లికేషన్ ఫర్ పెండింగ్ నాలా, ప్రోహిబిటెడ్ ల్యాండ్, కోర్ట్ కేస్ ఇంటిమేషన్, తదితరాలలో అప్లోడ్ చేయాల్సిన డాక్యుమెంట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు, చదువురానివారు, తెలియని వారికి ధరణిలో ఏ విధంగా అప్లోడ్ చేసుకోవాలో తెలియక ఇబ్బందులు ఎదురవుతాయని వారికి మీసేవ ఆపరేటర్లు సహకరించి అన్ని వివరాలతో అవసరమైన డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ అప్రూవల్ ఆఫ్ ఆప్లికేషన్‌కు మీసేవ విఎల్ఈ లే కీలకపాత్రదారులని అన్నారు. అప్లికేషన్స్ ప్రాపర్‌గా అప్లోడ్ చేయాలని, సిస్టం చట్టాన్ని అర్థం చేసుకోవాలన్నారు. సక్సేషనల్లో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. తప్పు చేస్తే శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. మీ సేవ ఆపరేటర్లకు ధరణి మాడ్యుల్స్‌పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. అనంతరం ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సేవలోపం లేకుండా పనిచేయాలని కోరారు. 2010 నుండి 2016 మధ్య ఆధార్ పొందిన వారందరూ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కేంద్రంలో లేదా ఆన్లైన్‌లో డాక్యుమెంట్ అప్డేడ్ చేసుకోవచ్చన్నారు. రుజువులతో సహా మళ్లీ అప్డేట్ చేసుకోవాలని, ఆప్డేట్‌కోసం ఒరిజినల్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువు, అడ్రస్ అప్డేట్ డాక్యుమెంట్ల ప్రూఫ్ తీసుకెళ్లాలని, నమోదు ఫారంలో వివరాలు కచ్చితంగా పూరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. ఆధార్ అప్ డేట్ విషయమై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మీసేవ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్, కలెక్టరేట్ ఏఓ, ఛాసిల్దారు, మీసేవ కేంద్రాల నిర్వహకులు(విఎల్ఈలు), మీసేవ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రదీప్, ఎన్ఐసి ఈడిఎం ఉదయ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మహిళా సమాఖ్య సమావేశం

నిజాంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త : మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిఆర్‌డిఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తీసుకున్న రుణాలను కొత్త వ్యాపారాలపై పెట్టుబడి పెట్టి ఆర్థికముగా ఎదగాన్నారు. గ్రామ సంఘాల్లో బాల్యవివాహాలు జరగుకుండా, బాల కార్మికులు ఉండకుండా చూడాలని, స్త్రీ నిధి బ్యాంకు రుణాలు పొంది సకాలంలో చెల్లించుట గూర్చి, సంఘాలు, గ్రామ సంఘాల ప్రత్యక్ష సమావేశాలు ఆన్‌లైన్ నమోదు మొదలైనవాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి స్వప్న, ఏపీఎం వెంకటస్వామి, సీసీలు స్వరూప, లక్ష్మి అకౌంటెంట్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ స్వామి, స్త్రీనిధి మేనేజర్ ఐలమ్మతో పాటు వివిధ గ్రామ సంఘాల అద్యక్షురాలు పాల్గొన్నారు.

ఆధార్ సేవా కేంద్రం తనిఖి

మెదక్, నవంబర్ 22, ప్రభాతవార్త: మంగళవారం చిన్నశంకరంపేటలోని ఆధార్ కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి పరిశ్రలించారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి పౌరుడు ఆధార్ కార్డును చరవాణికి అనుసంధానం చేయాలని తెలిపారు. సిబ్బంది సకాలంలో ఉండి సేవలందించాలని, సేవా కేంద్రం తెరవని పక్షంలో బయట ప్రజల సౌకర్యార్థం బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆధార్‌కు సంబంధించి మార్పులు, చేర్పులు వంటి వాటిని సరి చేయడానికి ఆదార్ కేంద్రాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో గణేష్‌రెడ్డి ఉన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

రాయపోల్, నవంబరు 22, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల పరిధిలోని వీరారెడ్డిరెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. రాయపోల్ ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వేముల భాస్కర్ (33) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తన భార్య రేణుక నేల రోజుల క్రితం వాళ్ల అమ్మ ఆరోగ్యం బాగలేక చూసుకోవడానికి హైదరాబాద్‌లో ఉంటున్న వాళ్ల అమ్మగారి ఇంటికి వెళ్లింది.అదివారం రోజు భాస్కర్ వాళ్ల తల్లితండ్రులతో సంసారం విషయంలో గొడవ పడి పురుగుల మందు త్రాగాడు.వెంటనే గజ్వేల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు చేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్యహత్య

రాయపోల్,నవంబరు 22, ప్రభాతవార్త : అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్యహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో చోటు చేసుకుంది. బేగంపేట ఎస్ఐ అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్కల్ గ్రామానికి చెందిన ఇంటినుక పెంటయ్య (42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. విరికి బేగంపేట గ్రామ శివారులో 20 గుంటల భూమి ఉంది. అట్టి భూమిలో గత కొద్ది రోజుల క్రితం అప్పు చేసి బోరు వేయగా నీళ్లు రాకపోవడంతో మనస్థాపనికి గురై మరియు ఇటీవల జరిగిన రోడ్డు విస్తరణ సర్వేలో తన భూమి పోతుందని అనే భయంతో గత కొద్ది రోజుల నుండి బాధపడుతూ గత వారం రోజుల క్రింద పురుగుల మందు త్రాగాడు. వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మేరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు

వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్‌పై అవగాహన కల్పించాలి

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కరెంటు, నీళ్లు, రైతు బంధుతో పాటు కొత్తగా బ్యాంకుల ద్వారా సులభతరంగా రుణాలు పొందేందుకు అలాగే రుణాలు తీసుకొని బకాయిలు చెల్లించలేక ఇబ్బదులు పడుతున్న రైతులు రుణ విముక్తులు అయ్యేలా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ సువర్ణావకాశమని..ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్‌రావు అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం బ్యాంకర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి బ్యాంకు రుణ విముక్తికై వన్ టైమ్ సెటిల్‌మెంట్ అంశంపై చర్చించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత రైతులు వ్యవసాయ రుణాలను అన్నిబ్యాంకులు తప్పనిసరిగా రెన్యూవల్ చేయాలని బ్యాంకర్లకు అదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, ఏపీజీవీబీ, టీజీబీలలోని రైతులు రుణవిముక్తి కలగనున్నదని తెలిపారు. వివిధ బ్యాంకుల నుంచి ఓటిఎస్ స్కీమ్ కింద 12శాతం నుంచి 50శాతం వరకూ మొండి బకాయిలు ఉండి క్రాప్‌లోన్ తీసుకొని తిరిగి కట్టలేక పోయిన వారికి నాలుగు బ్యాంకుల నుంచి వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. వన్ టైమ్ సెటిలిమెంట్ స్కీమ్‌పై పెద్ద యెత్తున అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఫిషరీస్ కింద రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి తొందరగా గ్రౌండింగ్ చేయాలన్నారు. డెయిరీ మెయింటెనెన్స్ కింద పశువులకు దాణా తదితర వాటికి డెయిరీ పెంపొందించేలా రుణాలు త్వరగా గ్రౌండింగ్ చేయాలని బ్యాంకర్లను మంత్రి అదేశించారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్టీసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్, అర్‌బీఐ ఏజీఎం శివరామన్, నాబార్డు డీడీఎం తేజన్, యూనియన్ బ్యాంకు డీజీఎం సత్య ం, ఏపీజీవీబీ అర్ఎం అశాలత, కెనరా బ్యాంకు మాధవి, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

మెదక్, నవంబర్ 22 ప్రభాతవార్త: మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సీఐ మధు ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రతి రోజు పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, పోలీస్‌స్టేషన్‌కు వచేనఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలని, ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ఆన్‌లైన్ వినియోగించు విధానం, టీఎస్ కాప్స్ ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయు మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ సైదులు, మెదక్ పట్టణ సీఐ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరస్తులను గుర్తుపట్టడంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్

పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు

మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 22, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రామాయంపేట మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మంగళవారం ప్రభుత్వ హైస్కూల్ నిర్వహించారు. మండలపరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. అందులో ప్రతిభ చూపి గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికేట్‌లతో పాటు మెమెంటోస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చడానికి, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయడానికి ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాగా తెలుగు మీడియం నుండి కాట్రియాల గ్రామ జడ్పీహెచ్ ఎస్‌కు చెందిన సిహెచ్. సౌందర్య, కె.నవనీత, ఎం.రోజాలు ప్రథమ బహుమతి అందుకోగా, అక్కన్నపేట గ్రామ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కె. లత, ఈ.మౌనిక, బి. ప్రసన్నలు రెండవ బహుమతి అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్‌మీడియం నుండి తెలంగాణ మోడల్ స్కూల్ రామాయంపేటకు చెందిన పి.సాయికృష్ణ, ఎన్. సాత్విక్, ఎస్‌డి.అరుబ తస్లీమ్‌లు మొదటి బహుమతి అందుకోగా, గురుకుల పాఠశాలకు చెందిన బి.రుచిత, ఈ.భవాని, జి.స్నేహలు రెండవ బహుమతి అందుకున్నారు. ప్రైవేటు పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి స్థానిక వివేకానంద విద్యాలయానికి చెందిన ఎ.సాయిసోహమ్, జె.సాయి చరణ్, జి.రమ్యశ్రీలు మొదటి బహుమతి అందుకోగా, మంజీరా విద్యాలయానికి చెందిన జి.శ్రీరాం, వి.సాయిచంద్ర, జి.ప్రణయ్‌లు రెండవ బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రధన కార్యదర్శి రాజేందర్, లక్ష్మణ్, శంషుద్దీన్, సతీష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠదామాలను వినియోగించుకోవాలి

మిర్జాపల్లి పంచాయతీలో రికార్డులను తనిఖీచేస్తున్న తరుణ్ కుమార్

మెదక్, నవంబర్ 22, ప్రభాతవార్త: గ్రామాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డీపీవో తరుణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల పరిధి మడూర్, మిర్జాపల్లి, మిర్జాపల్లి తండా గ్రామంలో వైకుంఠదామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠదామాలను అందుబాటులో ఉంచిందని, అవసరం ఉన్నవారు వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖి చేశారు. ఆయన వెంట ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, మిర్జాపల్లి తండా సర్పంచి బుచ్చమ్మ,పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పరశురాంనాయక్ ఉన్నారు.

ఉమ్మడి సర్వే ప్రారంభం

కొండాపూర్‌లో సర్వే చేపడుతున్న అటవీ,రెవెన్యూ అధికారులు

మెదక్, నవంబర్ 22, ప్రభాతవార్త: వివాదాస్పద అటవీ, రెవెన్యూ భూములను సర్వే చేపట్టి ధరణి పోర్టల్ నుండి పార్ట్ బిలో ఉన్న భూములను తొలగించి న్యాయం చేయాలని రైతులు సోమవారం చిన్నశంకరంపేటలోని ఎడిప్పల్ వద్ద మెదక్-చెగుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. అధికారుల హామి మేరకు మంగళవారం అటవీశాఖ అధికారి స్రవంతి, రెవెన్యూ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి సర్వే చేపట్టారు. సర్వే నంబరు 356,349లలో సర్వే పూర్తి కావచ్చిందని, 139 సర్వేనంబర్‌లో బుధవారం సర్వే కొనసాగిస్తామని, అటవీ భూమికి బౌండరీలు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఉమ్మడి సర్వేలో అటవీ శాఖ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పట్టించుకోని తల్లి - తల్లిడిల్లిన పసి హృదయాలు

పిల్లలతో మాట్లాడుతున్న సర్పంచి మంచాల లక్ష్మణ్

మెదక్, నవంబర్ 22, ప్రభాతవార్త: అమ్మ... ఏ మనిషి జీవితానికైనా పునాది. జన్మనిచ్చిన నాటి నుండి జన్మను చాలించే వరకు బిడ్డలే లోకంగా బతుకుతుంది తల్లి. నవమాసాలు మోసి జన్మనిచ్చిన పిల్లల్ని పెంచి పెద్దచేయాల్సిన తల్లి వారిని పట్టించుకోవడం మానేసింది. ఇలాంటి హృదయ విషాదకర సంఘటన మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సుగుణ,నర్సింలు దంపతులు. వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వీరికి 10వ తరగతి చదివే జయశీల, 5వ తరగతి చదివే అనితా, 3వ తరగతి చదివే భానుశ్రీలు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. విరు చందంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. మూడు నెలల క్రితం నర్సింలు అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందాడు. పిల్లల అలనా,పాలనా చూడాల్సిన కన్న తల్లి వారిని పట్టించుకోవడం మానేసింది. ఇంట్లో నుండి వెళ్లిపోవాలని అంటూ, అన్నం సరిగ్గా పెట్టడం లేదని, తరచూ కోడుతూ హింసిస్తూ ఉండేదని, రోదిస్తూ పిల్లలు వీధిలోకి పరిగెత్తారు. విషయం తెలుసుకున్న సర్పంచి లక్ష్మణ్ పిల్లల వద్దకు వెళ్లి ఆరా తీయగా, ఆ పిల్లలు సర్పంచిని పట్టుకోని బోరున విలపించారు. తల్లి సుగుణను మందలించి, పిల్లల్ని కోట్ట వద్దని తెలిపి, ఇంటికి వెళ్లాలని పిల్లలకి సూచించగా ఇంటి మాత్రం వెళ్లమని రోదిస్తూ అతనికి చెప్పారు. వీధిలోని వారు పిల్లల్ని కోట్టకూడదని చాలా సార్లు సుగుణకు చెప్పామని,అయినా ఆమెలో ఎలాంటి మార్పు రాలేదని స్థానికులు తెలిపారు. నాన్నా బ్రతికుంటే మాబ్రతుకులు వెరేలా ఉండేవని వారు రోదించిన తీరు అక్కడున్న వారిని కలచి వేసింది. సర్పంచి లక్ష్మణ్ ఆ ముగ్గురు బాలికలను చిన్నశంకరంపేట పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చెర్పించారు. ఈ విషయం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తినుకెళ్లి బాలికలకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు.

మామిడి తోటల్లో ఎండు తెగులు

శామీర్‌పేట, నవంబర్ 22 ప్రభాతవార్త : మామిడితోటల్లో ఇటీవల ఎండు తెగులు రోగాన్ని గుర్తించటంజరిగిందని మేడ్చల్‌జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి పేర్కొన్నారు. ఎంగు తెగులు డైబ్యాక్ అని కూడ అంటారని అన్నారు. బోట్రాడిపిలోడియ థియోబ్రోమే అన్న శిలీంద్ర వల్ల అక్టోబర్,నవంబరు నెలల్లో ఎక్కువగా వస్తుందన్నారు.

తెలంగాణలో సంక్షేమ పథకాలు అద్భుతం

-మోత్కూపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శుభోదయం

-టిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

సీసీరోడ్డు శిలాపల్కాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సర్పంచ్, ఎంపీపీ, జెడ్పిటీసి

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువకులు

మొయినాబాద్, నవంబర్22, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అద్భుతంగా నడుస్తున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసారన్నారు. మంగళవారం ఎమ్మెల్యే యాదయ్య మొయినాబాద్ మండలంలోని పలుగ్రామాల్లో శుభోదయం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి వార్డును తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి రైతు బంధు వస్తుందా అని అడిగి తెలుసుకోని, ఆసరా ఫించన్ దారుల వద్దకు వెళ్లి ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలోని సీసీరోడ్డును ప్రారంభించారు. మోత్కూపల్లి గ్రామంలోఎమ్మెల్యే ఆధ్వర్యంలో యువకులు ఫిరంగి నర్సింగ్‌రావు, ఇరుకోళ్ల నవీన్, వెంకటేష్, రాజు, తైదల మహేందర్ తధితరులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలోలేని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతంగా ప్రవేశపెట్టారని, రాష్ట్రంలో మధ్యవర్తుల పెత్తనాలు లేకుండా నేరుగా రైతుల ఖాతాలోనే నగదు జమచేస్తున్నారని అన్నారు, ప్రతి ఒక్కరికి ఆర్థికంగా సహాయం అందించే పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ చోరవతోనే అద్భుతంగా నడుస్తున్నాయని గుర్తుచేశారు, టీఆర్ఎస్ పరిపాలన అభివృద్ధితోనే మిగితా పార్టీల నాయకులు టీఆర్ఎస్ వైపు మోగ్గుచూపుతున్నారని అన్నారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకోని త్వరలోనే ప్రతి పనికి పరిష్కారం చూపుతానని హమీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్‌చెందర్, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, సర్దానగర్ మార్కెట్ వైస్ చైర్మెన్ రహూఫ్, మొయినాబాద్ టీఆర్ఎస్ యూత్ అద్యక్షుడు పూసల పరమేష్, ఉపాధ్యాక్షులు సునీల్, వార్డుమెంబర్ కిరణ్, పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

నాగారం నవంబర్22,ప్రభాతవార్త : ప్రతి ఒక్క విద్యార్థి తన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా వారు ఆసక్తిగల రంగాలను ఎంచుకుని,వారు ఆ రంగంలో ఉన్నత స్థితికి చేరుకోవాలనే స్ఫూర్తిని కల్పించడమే చెకుముకి టాలెంట్ టెస్ట్ ముఖ్యఉద్దేశమని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కీసర మండల పరిధిలో గల ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను మంగళవారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు.చెకుముకి టాలెంట్ టెస్ట్ స్కూల్ స్థాయిలో ఈ నెల 18న నిర్వహించి,అందులో ప్రతిభ కనబరిచిన 8,9,10వ .తరగతి విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేయగా మంగళవారం విద్యార్థులను ఒక టీంగా ఏర్పాటు చేసి,మండల స్థాయి పరీక్షను నిర్వహించారు.ముందుగా నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రమీల సంబరాలల్లో భాగంగా మండల్ లెవెల్ మండల స్థాయి పరీక్ష ప్రశ్నపత్రాలను విడుదల చేసి,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ...టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వారిలో దాగివున్న ప్రజ్ఞా పాటవాలను వెలికి తీయడానికి ఉపయోపడుతుందని వారు తెలియజేశారు.అనంతరం కీసర మండల అధ్యక్షుడు పటేల్ నర్సింహులు,ప్రధాన కార్యదర్శి ఎంఎల్ చౌదరిలు మాట్లాడుతూ...గత 33 సంవత్సరాల నుండి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని కీసర మండల పరిధిలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు స్కూల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల చేత మండల స్థాయి టెస్ట్‌కు ఎంపిక చేసి ,మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పరీక్షను ఈ నెల 28న నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లాస్థాయి పరీక్షకు నాగారం సెరినిటీ పాఠశాల,సెయింట్ జోసఫ్ దమ్మాయిగూడ ,నాగారం ప్రభుత్వ పాఠశాల కీసర ప్రభుత్వ పాఠశాల చేర్యాల ప్రభుత్వ పాఠశాల జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికయ్యాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు (ఫిజికల్ డైరెక్టర్)కీసర జోనల్ ఇంచార్జీ యాదయ్య,చేర్యాల ఫీజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రామచందర్,జన విజ్ఞాన వేదిక కీసర మండల ప్రధాన కార్యదర్శి ఎంఎల్ చౌదరి నాగారం పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి జాతీయ రహదారి పనుల పరిశీలన

చౌదరిగూడలో జాతీయరహదారి వద్ద నిర్మిస్తున్న కల్వర్టును పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 22, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో జరుగుతున్న జాతీయరహదారి-163 విస్తరణ పనులను మంగళవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని జోడిమెట్ల విజయపురి కాలనీ ఎదురుగా నిర్మిస్తున్న కల్వర్టును ఆయన పరిశీలించి పనుల ప్రగతిని తెలుసుకున్నారు. సోమవారం మంత్రి మల్లారెడ్డి నారపల్లి-ఎదులాబాద్ రోడ్డు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసి అనవసర విమర్శలు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఆర్ఎఫ్ నిధులు రూ.15 కోట్ల చేపట్టనున్న రోడ్డుకు భూమిపూజ చేసిన మంత్రి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు ఎన్ఆర్ఈజిఎస్‌తో గ్రామాల్లో రోడ్లు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు, పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, రైతువేదికలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఉపాధి హమీ పథకం కూలీల ద్వారా సహకారం అందిస్తుండగా మంత్రి మరచిపోయి అర్థరహిత విమర్శలు చేయడం తగదన్నారు. కేంద్ర నిధులతో వేసిన శిలాఫలకం వద్ద అధికారిక కార్యక్రమాన్ని టిఆర్ఎస్ కార్యక్రమం లాగా మార్చి జైకేసీఆర్, జైకెటిఆర్, జైమల్లన్న అంటూ నినాదాలు చేయడం అవివేకమని ఆయన ఎద్దేవా చేశారు. హెచ్ఎండిఏ నుంచి గ్రామాలకు ఎల్ఆర్ఎస్ నిధులు విడుదల చేయించడంలో మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారని ప్రతిరోజు కేసీఆర్‌కు భజన చేస్తూ అసమర్థ మంత్రిగా పేరు తెచ్చుకున్నారని ఎంపిపి విమర్శించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు బసవరాజుగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

భూ పోరాటాలను ఉధృతం చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

కొడంగల్,నవంబర్ 22ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను పేదలకు పంచేదాకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో భూ పోరాటాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభ సందర్భంగా మంగళవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిధి గృహం నుంచి పట్టణ శివారులోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీగా తరలివెళ్ళారు. అనంతరం అక్కడే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప జెండాను అవిష్కరించి మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పి.మల్లేష్ ప్రారంభ ఉపన్యాసంతో మహాసభను ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతు రానున్న రోజుల్లో ప్రభుత్వ భూములు ఎక్కడున్నా జెండాలు పాతి అక్రమించుకొని పేదలకు పంపిణీ చేస్తామన్నారు.కొడంగల్‌లో 1156,పరిగిలో 80 ఎకరాలు, తాండూర్,వికారాబాద్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు.అలాగే అరర్హులైన పేదలందరికి 120 గజాల ఇంటి స్థలాలు ఇవ్వడం, సొంత ఇంటి స్థలాలు ఉన్న వారికి ప్రభుత్వం లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వలసల నివారణ కోసం అమలు చేస్తున్న ఉపాధిహమీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,రోజు కూలీ రూ.600 చోప్పున చెల్లిస్తు 200 పని దినాలకు పెంచాలన్నారు.పేదలకు ఇచ్చిన హమీలు డబుల్‌బెడ్ రూం,మూడు ఎకరాల భూమి,రైతు రుణమాఫీ,అర్హులైన పేదలందరికి దళిత బంధు పథకం,నిరుద్యోగ భృతి తదితర హమీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని సవరణ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ అందించాలన్నారు.అనంతరం మహాసభలో 15 మందితో కూడిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.ఏడు మందితో ఆఫీస్ బేరర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా డిసెంబర్ 29,30,31 తేదిల్లో ఖమ్మం జిల్లాలో జరుగనున్న రాష్ట్ర మహాసభలకు 11 మంది డెలిగేట్స్‌ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,బుస్స చంద్రయ్య,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.మహిపాల్,మల్లయ్య,ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి దశరత్, కొత్తూర్ చంద్రయ్య, సత్తయ్య, మల్లప్ప,శేఖర్, రఘురామ్, శ్రీనివాస్, రమేష్,చందు, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.ఇదిలావుండగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభను పురస్కరించుకొని కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంతం ఎరుపు రంగు జెండాలతో ఎరుపు మయంగా మారింది.

మహాసభలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

వృద్ధురాలి ఆత్మహత్య...? లేక హత్యనా...?

- వృద్ధురాలి మృతిపై గ్రామస్థుల అనుమానం

- ఘటన స్థలంలో కిరోసిన్ బాటిల్‌ను సేకరించిన పోలీసులు

బషీరాబాద్,నవంబర్ 22,ప్రభాతవార్త: వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి,డాక్టర్ సయ్యద్ సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ముక్త శాంతమ్మ(67) సోమవారం రాత్రి సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.మృతురాలి కొడుకు నర్సిములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు.మృతురాలు శాంతమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి పెద్ద కొడుకు హైదరాబాద్‌లో,చిన్న కొడుకు కర్ణాటకలో నివాసం ఉంటున్నారు.గత ఎడాది క్రితం శాంతమ్మ భర్త ముక్త వీరయ్య మరణించటంతో నాటి నుండి ఒంటరి జీవితం గడపలేక కుటుంబ సభ్యులతో చచ్చిపోతానని పదే పదే చెబుతుండేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.తల్లి బాగోగులు పట్టించుకోకపోవటంతో వృద్ధురాలు మనస్థాపానికి గురై సోమవారం రాత్రి ఈ ఆఘయాత్యానికి ఒడిగట్టి ఉంటుందని ఎస్ఐ విలేకరలతో పేర్కొన్నారు. కాగా వృద్ధురాలి మృతిపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: శాంతమ్మ ఇంటి పక్కన ఉంటున్న ఓ కుటుంబం సోమవారం సాయంత్రం ఆమెతో గొడవ పడినట్లు తెలిపారు. గొడవ కారణంగా ఆమెను హతమార్చి ఆపై నిప్పు అంటించి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు.వృద్ధురాలు ఆత్మహత్య చేసుకోవటం ఏమిటని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

కిరోసిన్ ఎక్కడిది...?వృద్ధురాలు ఆత్మహత్యకు కిరోసిన్ వాడినట్లు ఎస్ఐ పేర్కొనటంతో గ్రామస్థులు ఈ విషయంపై చర్చించుకున్నారు.వృద్ధురాలి మృతిపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వృద్ధురాలు గడప దాటి బయటికి వెళ్లలేని స్థితిలో ఉందన్నారు.వృద్ధురాలిని ఎవరో హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కిరోసిన్ సరఫరాపై బషీరాబాద్ రెవెన్యూ అధికారులకు వివరణ కోరాగా తెలంగాణలో గత రెండు సంవత్సరాల నుండి కిరోసిన్ సరఫరా నిలిపివేసినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

చిల్కూర్ చెరువులో పడి వ్యక్తి మృతి

మొయినాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త : మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామానికి చెందిన గునుగూర్తి మహేష్ (24) చిల్కూర్ కుంటలో పడి మృతి చెందాడు, చిల్కూర్ గ్రామానికి చెందిన గునుగూర్తి జంగయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు వివరాలు వెల్లడించారు, వారి కోడుకు మహేష్ చిల్కూర్ బాలాజీ టెంపుల్ వద్ద కొబ్బరికాయలు అమ్ముతు జీవణం కోనసాగించేవాడని, అతను తాగుడుకు బానిస అయిపోయి రోజు తాగుతూండేవాడని అన్నారు, ఆదివారం అందాజ మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి తనకోడుకు మహేష్ తన కూతురు దగ్గరికి వెళ్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయాడున్నారు, తిరిగి ఇంటికి రాకపోవడంతో తేది 21,11,2022 నాడు వారి కూతురికి ఫోన్ చేసి తమ్ముడు వచ్చాడా అని అడగగా రాలేదని తెలుపడంతో బంధువుల దగ్గర మరియు ఫ్రెండ్స్ దగ్గర ఆచూకీ గురించి అడుగగా ఎటువంటి సమాచారం అభించలేదన్నారు, 22,11,2022 నాడు మధ్యాహ్నం 2 గంటలకు సమయంలో గ్రామస్తుల ద్వార నా కోడుకు మహేష్ మా ఊరి కుంటలో పడి చనిపోయాడని తెలిపారు. అతను తాగిన మైకంలో కుంటలో పడి చనిపోయి ఉంటాడని అతని మరణం పై మాకు ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు, మహేష్ తండ్రి జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్టు

జగదేవ్‌పూర్, నవంబరు 22 (ప్రభాతవార్త): చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మంగళవారం మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించగా ఇందులో 14 టీమ్‌లు పాల్గొనగా ఆంగ్ల మాధ్యమం నుండి ప్రథమ స్థానం ఎంజెపిఆర్ఎస్ జగదేవ్‌పూర్, ద్వితీయ స్థానం జెడ్‌పిహెచ్ఎస్ మునిగడప, తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానం జెడ్‌పిహెచ్ఎస్ గొల్లపల్లి, ద్వితీయస్థానంలో బాలికల ఉన్నత పాఠశాల జగదేవ్‌పూర్‌లు నిలువగా ప్రైవేట్ పాఠశాలల విభాగంలో సెయింట్ విన్సెంట్ హైస్కూల్ అలిరాజపేట పాఠశాలలు నిలిచాయని, విజేతలైన విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి, జి.ప్రవీణ్ కుమార్, అశోక్, రమేష్, హరికృష్ణ, సుశాంత్, సంతోష్ పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్నిరంగాల్లోనూ ముందుండాలి

- సిఐ మున్నూరు కృష్ణ

విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న సిఐ కృష్ణ

దుబ్బాక, నవంబర్ 22, ప్రభాతవార్త: నేటి సమాజంలో బాలికలు చదువుతో పాటుగా విజ్ఞానంలో, క్రీడా రంగాలోని ముందుండాలి దుబ్బాక సిఐ మునూ ్నరు కృష్ణ అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణంలో కస్తూర్బా పాఠశాలకు చెందిన నలుగురు బాలికలు గడుగ్గాయి అనే పిల్లల ఆన్‌లైన్ పత్రికకు కథలను రాసి, ఉత్తమ కథలుగా ఎంపికై, బహుమతులను గెలుచుకున్న బాలికలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా పాల్గొన్న దుబ్బాక సిఐ కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలపై బాలికలకు కనీస అవగాహన ఉండాలన్నారు. అనంతరం ఇటీవలే హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో బంగారు, వెండి పతకాలను సాధించిన ఇదే పాఠశాలకు చెందిన బాలికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రాలను చూపుతున్న నాయకులు

దుబ్బాక, నవంబర్ 22, ప్రభాతవార్త: భారత విద్యార్థి ఫెడరేషన్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సాధిక్ అన్నారు. డిసెంబర్‌లో 13 నుండి 16 వరకు జరుగుతున్న జాతీయ సభలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం దుబ్బాక మండల కేంద్రంలో శ్రీ వివేక వర్ధిని డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగ

బీంరావును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి

భీంరావుకు సత్కారం

మిరుదొడ్డి, నవంబర్ 22, ప్రభాతవార్త : అంతర్జాతీయ అంబేద్కర్ సేవా సమితి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జిగా నియమితులైన భూంపల్లి భీంరావును మంగళవారం అక్టర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శాలువ, పూలమాలలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో ప్రథమ స్థానం

చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చకుముకి సైన్స్ సంబరాల్లో శ్రీవాణి టెక్నో స్కూల్ విద్యార్థులు చక్కటి ప్రతిభకనబరిచారు. మండలస్థాయిలో అర్.శివకుమార్, సిహెచ్.హిమజ, కె.కావ్య ప్రథములుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠ శాల కరస్పాండెంట్ సిహెచ్.సత్యం విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని పోటీ పరీక్షలల్లో ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులను సిద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనుగడ కోసమే కాంగ్రెస్ పార్టీ నిరసనలు

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి

బెజ్జంకి, నవంబర్ 22, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ మనుగడ కోసమే ఆ పార్టీ నాయకులు నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని నిరసన పేరుతో కాంగ్రెస్ పార్టీ మండల ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని.. బెజ్జంకి నుంచి బేగంపేట వరకు నిర్మించే రోడ్డు ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని పోతారం నుంచి బెజ్జంకి వరకు వేసిన టెండర్ ప్రక్రియ రద్దు కావడం వల్ల ఆలస్యం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పూరైన సీసీ రోడ్లు కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా అని మహిపాల్‌రెడ్డి ప్రశ్నించారు.

విశ్వకర్మ సేవా సమితి నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

సిద్దిపేట రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలో విశ్వకర్మ సేవా సమితి కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి అదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గుగ్గిల వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వకర్మ సేవా సమితి అధ్యక్షులుగా పెండోట శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శిగా శానంగారి చంద్రశేఖరాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసాచారి, చంద్రశేఖరాచారిలు మాట్లాడుతూ సంఘం పటిష్టతతో పాటు జాతీ అభివృద్ధి కోసం పాటుపడుతామన్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో కార్యవర్గాన్ని వేసి అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

టిఆర్ఎస్ నియోజకవర్గ విద్యార్థి అధ్యక్షుడిగా గందే చిరంజీవి

ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న చిరంజీవి

హుస్నాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త : టిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షునిగా గందే చిరంజీవి నియమిస్తూ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు నియోజకవర్గ విద్యార్థి, యూత్, సోషల్ మీడియా విభాగాల కోఆర్డినేటర్ సూరంపల్లి పర్శరాములు తెలిపారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ పార్టీలో యువతను బలోపేతం చేయడంతో పాటు వారిని ప్రోత్సహిస్తూ పార్టీకి,ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గందే చిరంజీవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు పుష్టగుచ్చం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాల్యం నుంచి శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త : విద్యార్థులు బాల్యం నుండి శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.మంగళవారం జన విజ్ఞాన ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ సంబరాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విధానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు మూడనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్,వెంకట రమణారెడ్డి,ధనలక్ష్మి, మార్కండేయ, నాగభూషనం,వీర సోమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సత్యసాయి జయంతి వేడుకలు

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 22, ప్రభాతవార్త : భగవాన్ శ్రీసత్యసాయిబాబా 97వ జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు సత్యసాయి సేవా సమితి ఆధ్యర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, 6.15గంటలకు పతాక ఆవిష్కరణ, 7 గంటలకు రుద్రాభిషేకము, 9 గంటలకు విద్యాజ్యోతి పథకం కింద దత్తత తీసుకున్న దామరచెరువు గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ, 9.30 గంటలకు స్థానిక కట్ల రాములు ఆయుర్వేద ఆసుపత్రిలో పేదలకు దుస్తుల పంపిణీ, మద్యాహ్నం 1 గంటలకు నారాయణ సేవ, 3 గంటలకు కోమటిపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో తాగునీటి సదుపాయానికి వాటర్‌ప్లాంట్ ఏర్పాటు, సాయంత్రం 5 గంటలకు జూల కార్యక్రమము, 6 గంటలకు భజన, 7 గంటలకు మహా మంగళహారతి, ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు కార్యక్రమాలలో పాల్గొనాలని సమితి సభ్యులు కోరారు.

రైతుల పక్షాన కాంగ్రెస్ పోరుబాట

పిసిసి సభ్యుడు మామిళ్ల ఆంజనేయులు

మాట్లాడుతున్న మామిళ్ల ఆంజనేయులు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 22 ప్రభాతవార్త: రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టినట్లు పీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు తెలిపారు. మంగళవారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న అన్ని మండల కేంద్రాలలో, 30న నియోజకవర్గ కేంద్రాలలో, 5న జిల్లా కేంద్రాలలో రైతుల పక్షాన నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో వెంటనే రుణమాఫీ చేయాలని,ఎనిమిది సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పంట నష్టాలకు వెంటనే పరిహారం ఇవ్వాలన్నారు. సమగ్ర భూసరేన జరిపి నిజమైన హక్కు దారులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని, వివాదాస్పద భూములకు గ్రామసభలు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారంచేయాలన్నారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్న ప్రాంతాలలో సాగుచేసుకుంటున్న వారికి ముందుగా అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు అందజేయాలని, ఆతర్వాత అటవీ, రెవెన్యూ శాఖల మధ్య సర్వే చేసి సరిహద్దులను గుర్తించాలని, సాగులో ఉన్న భూమి రెవెన్యూ భూమిగా తెలితే రెవెన్యూ చట్టాల ప్రకారం చట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు అహ్మద్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు సూఫీ, భూపతి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్, విష్ణు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న నారాయణరెడ్డి

కరాటే నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలో సివి రామన్ విద్యార్థుల ప్రతిభ

హుస్నాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త : ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన 36వ షోటో కాన్ నేషనల్ చాంపియన్ కరాటే పోటీల్లో హుస్నాబాద్ పట్టణానికి చెందిన సర్ సివి రామన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎనమిది మంది ప్రతిభకనబరచగా మంగళవారం విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కాయిన నారాయణరెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు.అనంతరం విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ధర్మపురి శ్రీనాథ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృధం,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పెత్తందారి వ్యవస్థకు ఊతమిస్తున్న బీజేపీ

మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

బెజ్జంకి, నవంబర్ 22, ప్రభాతవార్త : దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరంచేస్తూ పెత్తందారి వ్యవస్థకు బీజేపీ ఊతం పోస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో అర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవడానికి కారణం కేంద్రంలోని బీజేపీ పార్టీ అధికారంలో ఉండడమేనని తెలిపారు. దేశంలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులు జీవించలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలోని టిఆర్ఎస్ సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. విచ్చలవిడిగా సాగు చేయని భూములకు పట్టా పుస్తకాలతో రైతు బంధు అమలు చేయడం సరికాదన్నారు. వచ్చే నెల 2న సీపీఐ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బోనగిరి రూపేష్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, నిమ్మ ధర్మారెడ్డి, దొంతరవేణి మహేష్, పండుగ పర్శరాములు ,కుంభం రాములు, రొడ్డ చరణ్, రావుల కనకయ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు బోనగిరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులకే డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

రాయపోల్, నవంబరు 22, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకాన్ని చేపట్టి ఇండ్లు నిర్మిస్తే అట్టి ఇండ్లల్లో అనర్హులు నివాసం ఉంటున్నారని,రెవెన్యూ అధికారులు వెంటనే మళ్లీ రిసర్వేచేసి నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామస్తులు నగేష్, రాజయ్యలు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సహదేవ్‌కు వనతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కనీసం ఉండడానికి గూడు లేని నిరుపేద కుటుంబాలు లింగారెడ్డిపల్లి గ్రామంలో ఉన్నాయన్నారు. అలాంటి వారికి కాకుండా అనర్హులకు అధికారులు ఇండ్లు కేటాయించకున్న ఇటీవల కురుసిన వర్షాలకు ఎవరికి వారే వెళ్లి నిర్మించిన 25 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లల్లో అనర్హులు ఉంటున్నారని అన్నారు. దీనివల్ల వల్ల నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు.మళ్లీ ప్రభుత్వం సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు

తహసీల్దార్ సహదేవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి : ఎంఈఓ

కొండపాక, నవంబర్ 22, ప్రభాతవార్త : విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల ఎంఆర్సీ జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు మంగళ వారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందిచాలని..సైన్స్ అంటేనే శాస్త్రీయ వైఖరి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, రాజశ్రీ, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఉపాధ్యాయులు రామస్వామి, చంద్రభాను పాల్గొన్నారు. మొదటి బహుమతి కొండపాక బాలుర హైస్కూల్, రెండో బహుమతి కేజీబీవీ కొండపాక, తెలుగు మీడియం కేటగిరిలో మొదటి బహుమతి హైస్కూల్ దుద్దెడ, కుకునూర్‌పల్లి హై స్కూల్ గెలుపొందాయి.

రైతులకు భరోసా రైతు బీమా : నర్సింహారెడ్డి

ములుగు, నవంబరు 22 (ప్రభాతవార్త): రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వమని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ములుగు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో బొమ్మ లక్ష్మి ఇటీవల మృతిచెందగా ఆమె పేరుమీద భూమి ఉండడంతో ఆమెకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రైతు బీమా రూ.5 లక్షల ఎన్‌సి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంట్ల వెంకట్‌రెడ్డి, ఏఈఓ పృథ్వితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీమా చేయండి ధీమాగా ఉండండి

జగదేవ్‌పూర్, నవంబరు 22 (ప్రభాతవార్త): వ్యక్తిగత ప్రమాదబీమా పాలసీ చేసుకొని కుటుంబానికి ధీమా అందించాలని ఎస్‌బిఐ మేనేజర్ మనోహర్ అన్నారు. జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన కొట్టాల లలిత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతురాలికి ఎస్‌బిఐలో రూ.200 ప్రమాద బీమా ఉండడంతో వారి కుటుంబానికి రూ.4 లక్షల బీమా సొమ్ము మంజూరు కావడంతో మంగళవారం మేనేజర్ మనోహర్ సిబ్బందితో కలిసి మృతురాలి భర్త కొట్టాల యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌బిఐ వ్యక్తిగత ప్రమాదబీమా పాలసీలో కేవలం సంవత్సరానికి ఒక్కసారి రూ.100 చెల్లిస్తే రూ.2 లక్షలు, రూ.200 చెల్లిస్తే రూ.4 లక్షలు, రూ.500 చెల్లిస్తే రూ.10 లక్షలు, వెయ్యి చెల్లిస్తే రూ.20 లక్షలు వ్యక్తిగత ప్రమాద బీమా కింద కుటుంబానికి అందుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని ఎస్‌బిఐ ఖాతాదారులు అందరూ సద్వినియోగం చేసుకొని కుటుంబానికి భరోసా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ యశ్వంత్, బ్యాంకు సిబ్బంది పవన్, శ్రీధర్, కిరణ్, చంద్రశేఖర్, అప్పారావు, రాజు, బ్యాంకు మిత్ర మురళి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, నవంబరు 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాకర్‌రెడ్డిలు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, స్థానిక సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్యతో కలిసి మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్ బాబుయాదవ్‌లు రూ.7వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, నాయకులు గడ్డం రామచంద్రం, ఎండి.లతీఫ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ

దుబ్బాక, నవంబర్ 22, ప్రభాతవార్త: దుబ్బాక మండలంలోని నగరం గ్రామంలో సందా రాజయ్య, ఆకారం గ్రామంలోని కౌలిపాక బాబు, వడ్ల బాలరాజం, కమ్మరి సక్కుబాయి, అనుప నర్సింలు ఇటీవలే వివిధ కారణలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట నాయకులు పాతురి వెంకటస్వామి గౌడ్, కోరడ్ల రవింధర రెడ్డి, కోనపురం బాలు యాదవ్, నరేంధర్ రెడ్డి, గోపాల్, అనిల్, సంజీవ్, వెల్పుల యాదగిరి, గాజుల రమేష్, యాదవ రెడ్డి, ఎల్లం యాదవ్, విన య్, రాజి రెడ్డి, రజేందర్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : న్యాయమూర్తి

చట్టాలపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణ తేజ

బెజ్జంకి, నవంబర్ 22, ప్రభాతవార్త : చిన్న చిన్న గొడవలకు కోర్టు వరకు వెళ్లకుండా గ్రామ పెద్దలు, పంచాయతీల సమక్షంలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి ఎ.కృష్ణ తేజ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో హుస్నాబాద్ కోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, చిన్న తగవులతో స్టేషన్‌వరకు వెళ్లి అపై కోర్టుల చుట్టూ తిరగడం వల్ల సమయంతో పాటు ఆర్థికంగా నష్ట పోతారన్నారు. చిన్న గొడవలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించుకోవాలన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

పిల్లల తీరుపై ప్రత్యేక దృష్టిసారించాలని న్యాయమూర్తి ఎ.కృష్ణతేజ తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు మొబైల్ వాడకం ద్వారా చెడువైపు ఆకర్షితులవకుండా పర్యవేక్షించాలన్నారు.యువత గంజాయి వంటి మాదకద్రవ్యాల వాడకంలో రెండోసారి పట్టుబడితే 96 రోజుల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదక ద్రవ్యాలపై పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

మహిళల కోసం ప్రత్యేక చట్టాలు

మహిళల కోసం ప్రత్యేక చట్టాలున్నాయని వాటిపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి ఎ.కృష్ణతేజ చెప్పారు. ఎదైనా కేసు విషయంలో సూర్యాస్తమయం దాటితే మహిళలను కస్టడీలోకి తీసుకునే అవకాశం లేదన్నారు. తప్పని పరిస్థితిలో కస్టడిలోకి తీసుకోవాలంటే న్యాయమూర్తి ద్వారా లిఖిత పూర్వకంగా అనుమతి తీసుకున్నాకే మహిళ ఎస్ఐ లేదా కానిస్టేబుల్ ద్వారా కస్టడీలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు, రూ. లక్ష జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల ఐలయ్య, ఎస్ఐ నరేష్‌రెడ్డి, ఎంపిటిసి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములపై గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

పోడు భూమి రైతులకు హక్కు పత్రాలు మంజూరయ్యేలా కృషి : సర్పంచ్

కొల్చారం, నవంబర్ 22 ప్రభాతవార్త: పోడుభూమిని సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని కొల్చారం మండలం కొంగోడ్ గ్రామ సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం కొంగోడ్ గ్రామంలో సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన పోడు భూముల గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ఎంపీడీవో ప్రవీణ్‌తో పాటు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో 143 మంది పోడు భూములను సాగు చేస్తున్నారని, అందులో 58 మందికి హక్కు పత్రాలకు అర్హులని అధికారులు ప్రకటించారు. అర్హులజాబితాలో పేర్లు లేని రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ పోడుభూములను సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు మంజూరు అయ్యేలా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఎఫ్ఆర్‌సీ కమిటీ అధ్యక్షులు తుపాకుల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, పోతంశెట్టిపల్లి పంచాయితీ కార్యదర్శి అరుంధతి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, రేషన్ డీలర్ స్వామి, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

కొల్చారం, నవంబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్న ఘనపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం బాలల వద్దకు పాలన అన్న భావంతో స్థానిక సర్పంచి ఇందిరా ప్రియదర్శిని సందీప్, కార్యదర్శి, వార్డు సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని పరిష్కారానికి సూచనలు ఇస్తూ, ప్రభుత్వానికి తెలియజేసి అనుమతులు కోరుతూ సమస్యలుతీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం, ఎస్ఎంసీ చైర్మన్ శంకర్, సిద్ధలక్ష్మీ, ఉపాధ్యాయులు సిద్ధిరాములు, మహేష్, సంగయ్య, వార్డు సభ్యులు మల్లేష్, ఇమ్రాన్ బాబా, పుట్టి లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్లు పద్మ, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీని అందజేసిన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త: పలు వ్యాధుల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. నిజాంపేట మండలం చేల్మడ గ్రామానికి చెందిన బి.దుర్గయ్య తండ్రి నారాయణ అనారోగ్యం బారినపడిన విషయం మండల నాయకుల ద్వారా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. దీంతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి రూ.1,00,000 ఎల్‌వోసీని మంజూరు చేయించారు. ఎల్‌వోసీ పత్రాన్ని మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నిజాంపేట మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, చల్మెడ ఎంపీటీసీ నంద్యాల బాల్‌రెడ్డి, తిరుమల స్వామి, ఆలయ చైర్మన్ ఆకుల మహేష్, మాజీ ఉప సర్పంచి బాజ దుర్గయ్య, నగరం సర్పంచి గేమ్‌సింగ్, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడినడ, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, చింతల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు

ప్రచార యాత్రలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి

సంగారెడ్డి, నవంబర్ 22, ప్రభాతవార్త: టిఎస్‌యుటిఎఫ్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం రద్దు చేయాలి నూతన విద్యా విధానం ఉపసంహరించుకోవాలి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రచార యాత్రలో భాగంగా మంగళవారం జెడ్పిఎచ్ఎస్ కొండాపూర్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి బి సాయితేజ మట్లాడుతూ అసంబద్ధమైన సిపిఎస్ విధానం వెంటనే రద్దుచేసి, పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసే నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకి దారాదత్తం చేసే నూతన విధానం ప్రమాదకరమని, పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్ పెరిగి విధంగా ముందుకు వస్తున్న ఈ పాలసీ వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, కోశాధికారి పి శ్రీనివాసరావు, కార్యదర్శి బి సాయి తేజ, కొండాపూర్ మండల అధ్యక్షులు ఎన్ రాములు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, మండల బాధ్యులు అంజయ్య, బాలయ్య, బాల కిషన్, సంజీవయ్య, సంగీత పాల్గొన్నారు.

సిపిఎస్ విధానం రద్దు అంశాన్ని రాజకీయ ఎజెండాలో చేర్చాలి...

సంగారెడ్డి, నవంబర్ 22, ప్రభాతవార్త: టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా జరుగుతున్న ప్రచారయాత్రలో భాగంగా మంగళవారం మునిపల్లి మండల మోడల్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్రకోశాధికారి టి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కుమ్మక్కై సిపిఎస్ అనే అసంబంధమైన విధానం అమలు చేస్తున్నాయని, దీని ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అయిన తర్వాత కనీస పెన్షన్‌కు నోచుకోని ప్రమాదం ఉందని, సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, మిగతా అన్ని మేనేజ్మెంట్లలో ఉన్న టీచర్లకి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, కోశాధికారి పి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సాయి తేజ, జ్ఞానమంజరి, విశాలి, సుదర్శన్, టిఎస్‌యుటిఎఫ్ మునిపల్లి మండల అధ్యక్షకార్యదర్శులు బాలరాజు, మునిష్, నాయకులు సునీల్, శంకర్, కృష్ణమూర్తి, సురేష్, ప్రకాష్, సత్యనారాయణ, జ్యోతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు

బహుమతులను అందుకున్న విద్యార్థినీలు

సంగారెడ్డి, నవంబర్ 22, ప్రభాతవార్త: సహోదయా బెల్ క్లస్టర్ అండర్ 14 బాస్కెట్ బాల్ పోటీల్లో రామచంద్రాపురం పట్టణం భెల్ టౌనషిప్‌లోని జ్యోతి విద్యాలయ హైస్కూల్ బాస్కెట్ బాల్ క్రీడలో సత్తా చాటారని స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి తెలిపారు. మంగళవారం బాచుపల్లిలోని కెనడిద గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో క్లస్టర్ పరిధిలోని సిబిఎస్, ఈ స్కూలన్స మొత్తం 14 జట్లు పాల్గొన్నాయి. ఇందులో ముఖ్యంగా టీమ్ క్యాప్టన్ యుక్త, క్రగిడకారిణిలు శ్రీలక్ష, శ్రేష్ఠకాంత్‌లు ప్రత్యర్థి జట్లను ధీటుగా ఎదుర్కొని విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించి మూడో బహుమతి సాధించారు. వీరిని జ్యోతి విద్యాలయం ప్రిన్సిపల్ ఉమా మహేశ్వరి, కరస్పాండెంట్ ఆంబ్రోస్ బెక్‌లు అభినందించారు. వీరికి కఠోర శిక్షణనిచ్చిన పిఈటి వేణుగోపాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల చురుకుదనం పెరిగి, చదువుల్లో కూడా ఏకాగ్రత పెరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలని కోరారు. చదువుతో పాటు క్రీడకలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల మంచి ఫలితాలు సాధించామని తెలిపారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం

నీలం మధును సన్మానిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు

సంగారెడ్డి, నవంబరు 22, ప్రభాతవార్త: జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసేందుకు చిట్కుల్ సర్పంచ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హామి చేశారు. మంగళవారం గ్రామానికి చేరుకున్న నీలం మధు నిర్మాణ ప్రాంతానికి చేరుకుని భవనం రెండవ స్లాబ్ నిర్మాణానికి 1లక్ష 60వేల రూపయాలు అందిస్తానని సంఘం బాధ్యులకు మధు హామి చేశారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు నీలం మధును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అంబేద్కరన సంఘం అధ్యక్షులు మీసాల కృష్ణ, అన్నారం సాయిలు, నాడిమింటి నగేష్, మీసాల భాస్కర్, అన్నారం గణేశ్, మీసాలపెద్ద భాస్కర్, ఎన్ఎంఆర్ సంకార బోయిన మహేష్, వీరబోయిన సాయికుమార్, పూజారి వెంకటయ్య, బోగురు సత్యనారాయణ, దాది రమేష్, పూజారి శ్రీను, కర్రె రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా జ్ఞానేశ్వర మహారాజ్ పుణ్యతిథి

నాగల్‌గిద్ద, నవంబరు 22, ప్రభాతవార్త: మండలపరిధిలోని ముక్తాపూర్‌లో మంగళవారం సంత్‌శ్రీ జ్ఞానేశ్వర మహారాజ్ పుణ్య తిథిని ఘనంగా జరుపుకున్నారు. పుణ్యతిథి వేడుకల్లో పండరీపూర్ కర్రె భజన మండలి బృంధం ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగాయి. జ్ఞానేశ్వర మహారాజ్ చిత్ర పటానికి పూజలు నిర్వహించి భజనలు చేస్తూ మహారాజ్‌ను స్మరించుకున్నారు.

లక్డారంలో పర్యటించిన ఎమ్మెల్యే

పటాన్‌చెరువు, నవంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని లక్డారం గ్రామాన్ని మంగళవారం పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో నిర్మిస్తున్న ప్రకారం, గోపురం నిర్మాణం పనులు ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడి నుంచి గ్రామ పంచాయితీ నూతన భవనం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణ పనులను సకాలంలో నాణ్యవంతంగా పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్డారంలో వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

అపరిశుభ్రతకు కేరాఫ్ మహబూబ్ సాగర్ చెరువు

సంగారెడ్డి టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త: పట్టణ శివారులోని మహబూబ్‌సాగర్ చెరువును డివైఎఫ్ఐ కమిటి బాధ్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది ఖాజా అర్షదాదుద్దీన్, కార్యదర్శి టి అనీల్, జిల్లా కార్యవర్గ సభ్యులు యం బుచయ్య, పుండరీకంలు మాట్లాడుతూ సాయంత్రం వేళ్లలో పనులు ముగించుకుని ఆలసట తీర్చుకునేందుకు చెరువు కట్ట వద్దకు పోదామంటే చెరువు కట్టపై కూర్చోవడం అటుంచితే అటుగా నిల్చునే అవకాశం లేకుండా పోయిందని, దుర్వాసనతో చెరువు కట్ట ప్రాంతం కలుషితమయిందని వాపోయారు. చెరువు కట్ట పరిసరాలు పిచ్చిమొక్కలతో, చెత్తాచెదారంతో, పిచ్చ మొక్కలతో నిండుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మురుగు నీరు చెరువలోకి ప్రవహిస్తుండటం ఆందోళకరంగా ఉందని వాపోయారు. చెరువు కట్టపై రోడ్డు బీటలు వారి ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ చెరువును దత్తత తీసుకున్నప్పుడు నాలుగు రోజులు అధికారులు చెరువు కట్ట తమదే అన్నట్లుగా పరిశుభ్రంగా ఉండేలా చూసుకున్నారని, చెరువు పరిశుభ్రత మూడు నాళ్ల ముచ్చటగా ముగిసిందని విచారం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పురపాలక సంఘం అధికారులు, ప్రజాప్రతినిధులకు చెరువు కట్ట పట్ల అశ్రద్ధ వహించడం సరికాదని హెచ్చరించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి), జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్‌లు స్పందించి చెరువు కట్టపై కూర్చునే విధంగా ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు వినతి చేశారు. బాధ్యులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలకు పూనుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

మహాభూబ్ సాగర్ చెరువును పరిశీలిస్తున్న డివైఎఫ్ఐ బాధ్యుల దృశ్యం

పుల్‌కర్తి వంతెనను పరిశీలిస్తున్న ఆర్టీసి ఆర్ఎం సుదర్శన్ దృశ్యం

రోడ్డును పరిశీలించిన ఆర్టీసి ఆర్ఎం సుదర్శన్

మనూర్, నవంబరు 22, ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన నారాయణ ఖేడ్ నుంచి పుల్‌కుర్తి వరకుగల రోడ్డును, వంతెనలను సంగారెడ్డి ఆర్టీసి ఆర్ఎం సుదర్శన్ మంగళవారం పరిశీలించారు. రోడ్డుపై ఏర్పడ్డ గోతులు, వంతెన దగ్గర ప్రమాద ఘటికలు కానవస్తున్నట్లు ఆర్ఎం ఆధికారులకు గుర్తు చేశారు. ప్రమాదకరంగా ఉన్న రోడ్డు, వంతెనలచ విషయమై ఆర్ఎం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దృష్టికి ఫోన్‌లో సమాచారం అందించగా మరమ్మత్తుల విషయమై సానుకూలంగా స్పందించినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, చాల్కి సర్పంచ్ భర్త చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు చంద్రకాంత్ పాటిల్, ఆర్టీసి అధికారులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

గుమ్మడిదల, నవంబర్ 22,ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు దాచారం బిక్షపతి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెరాస పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలియజేయడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణమే పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా వారి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కుమ్మరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి తుడుం కాంతారావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్ట నాగులు, యూత్ అధ్యక్షులు పోతరాజు పోచయ్య, క్యాతం బాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భార్గవ చారి, జంగిట్టి మల్లేష్, టిఆర్ఎస్ కెవి అధ్యక్షులు గుండాగల్లా రాజు, లస్సంగాల్ల యాదగిరి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కలకంటి రమేష్, గుండగల సత్తయ్య, గుండ్లగళ్ల బిక్షపతి, దుండ్ల రవి, కుమారి, ఈశ్వర్, గండ్లగళ్ల నరసింహ, బేకు గణేష్, పోతురాజు నవీన్, నాల నరసింహ, బేకు గణేష్, పోతరాజు నవీన్, నరాల నరసింహ, లక్ష్మినారి చంద్రయ్య, బాబు, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన రైతు కుటుంబానికి రైతుబీమాతో భరోసా

గుమ్మడిదల, నవంబర్ 22, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రైతుబీమా పథకంతో అండగా నిలుస్తుందని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు తెలిపారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు నల్ల కృష్ణ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆ కుటుంబానికి రైతుబీమా 5 లక్షల ప్రోసిడింగ్ పత్రాన్ని మంగళవారం జెడ్పిటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొగులయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యఓఉలు మహమ్మద్ హుస్సేన్, నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎం నరేందర్‌రెడ్డి, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, నంధ్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, మద్దులబాల్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్‌రెడ్డి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు పాపిరెడ్డి, ఏఈఓలు నికిత, అస్మిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 22,ప్రభాతవార్త: దేశంలో ఏక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆమలుచేస్తూ తెలంగాణ రాష్ట్రం, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర చేనేత అభివృద్ధి కార్పోరేషన్ చైర్మేన్ చింత ప్రభాతకర్ అన్నారు.మంగళవారం సంగారెడ్డి మండలంలోని వివిద గ్రామాలకు మంజూరైన షాదిముబారక్, కళ్యాణలక్ష్మి సంబందించిన 52మంది లబ్దిదారులకు చెక్కులను సంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పంపిణి చేశారు. కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ఆమలు చేస్తూన్న సంక్షేమ పథకాలను ఇదర రాష్ట్రాలలో ఆమలు చేస్తూన్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమమే ప్రదాన ఆంశంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అనంతరం సంగారెడ్డి మున్సిపల్ చైర్మేన్ బొంగుల విజయలక్ష్మి,వైస్ చైర్మ్‌న్ లతావిజేందర్‌రెడ్డి, డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మేన్ పట్నం మానిఖ్యం, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ముస్తఫా, తహసిల్దార్ విజయ్‌కుమార్‌లతో కలిసి లబ్దిదారులకు చెక్కలను పంపిణి చేశారు. కార్యాక్రమంలో డిప్యూటి తహసిల్దార్ సాదత్, ఆర్.ప్రవీన్‌రెడ్డి , కౌన్సిలర్‌లు యాకుబ్ అలీ,మనిల మల్లేశం,విఠల్,సమీ తదితరులు పాల్గోన్నారు.

కంది పాత చెరువులోకి 92వేల చేపలు

కంది, నవంబరు 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పాత చెరువులో మంగళవారం 92వేల చేప పిల్లలను వదిలారు. మత్స్యకారుల సమక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో డిసిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, వైస్ డిసిసి చైర్మన్ పట్నం మాణిక్యం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, సర్పంచ్ విమల వీరేశం, మత్యశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి మోదిదిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణుల

సంగారెడ్డిలో ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం

సంగారెడ్డి టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త: సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇటీవల రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీ బిజెపి నాయకులపై అవాకలు చవాకులు విసిరినందుకు నిరసనగా సోమవారం బిజెపి నాయకులు ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ప్రధాన మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి అనంత కిషన్, కూన సంతోష్, బుచ్చి రాములు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఇన్‌చార్జి ఎఇగా నరసింహులు

పాపన్నపేట, నవంబరు 22, ప్రభాతవార్త: మండల విద్యుత్ ఇంచార్జి ఎఇగా నర్సింములు నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మండలంల ఏఇగా సేవలు అందించిన శేఖర్‌ను మెదక్ డివిజన్‌కు బదిలీ చేయడంతో శేఖర్ స్థానంలో నరసింహులను ఇంచార్జిగా బదిలీ చేశారు. మంగళవారం నరసింహులు ఏగా బాధ్యతలు స్వీకరించారు.

కార్తీకమాసం దీపోత్సవంలో పాల్గొన్న గోదావరిఅంజిరెడ్డి

సంగారెడ్డి, నవంబర్ 22, ప్రభాతవార్త: రాచమంద్రాపురం మండలం భారతీనగర్ డివిజన్ ఓల్డ్ ఎంఐజి కాలనీలో సోమవారం రాత్రి రామాలయంలో కోటి దీపోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు సి.గోదావరిఅంజిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ధరణి, మహిళాసంఘం అధ్యక్షురాలు రజిని, జనరల్ సెక్రెటరీ ఉమావతి, లక్ష్మీ, రేణుక, రత్నకుమారి, ఉమాదేవి, అన్నపూర్ణ, రాణి, సాయి, సుధా, దివ్య, వేణిశ్రీ, నారాయణ, ప్రభాకర్, శరత్‌బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వర ఆలయంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పూజలు

మనూర్, నవంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న కాశీ విశ్వేశ్వర మందిరంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న బిచ్కుంద సోమయప్ప అప్పగారి ఆశీస్సులు అందుకుని అప్పచే సన్మానం అందుకున్న చంద్రశేఖర్‌రెడ్డి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిచ్కుంద సోమయాప్ప చేసిన ప్రవచనాలను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషరెడ్డి,నాయకులు శేఖర్‌రెడ్డి, పోచయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్, రైతు సాధన సమితి అధ్యక్షులు బోయిని విఠల్, బీరప్ప, నర్సింలు, వెంకట్, మల్యల్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసిని అందజేసిన చింత ప్రభాకర్

సదాశివపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 24వార్డులో గత కొంత కాలంగా మదియా అనే అమ్మాయి వెన్నుముక వ్యాధి సమస్యతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వైద్య ఖర్చు నిమిత్తం తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి చైర్మన్ చింతప్రభాకర్ లక్ష 25వేల రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయి 22జీజేఎల్8: ఆయిల్‌ఫామ్ సాగును సందర్శించిన మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి

ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

-మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి

మర్కుక్, నవంబరు 22 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగుకు ఎంతగానో సహకరిస్తుందని, ఇలాంటి అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్ పంటలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ నూనె గింజల కన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి నాలుగు నుండి ఐదు రెట్లు అధికంగా ఉంటుందని, ఆయిల్‌ఫామ్ సాగు చేసిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి పొందవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ తోటలకు 90 శాతం రాయితీపై మొక్కలు, డ్రిప్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్, ఏఈఓ రజినికాంత్, రైతులు పాల్గొన్నారు. వ్యాధి నుండి తొందరగా కొలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, ఖలింపటేల్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, కంబాలపల్లి సర్పంచ్ శ్రీహరి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా, మహబూబ్‌అలి తదితరులు పాల్గొన్నారు.

పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సదాశివపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: కార్తీమాసం వచ్చిందంటే చాలు అయ్యప్ప మాల ధారణ ఎప్పుడెప్పుడు వేయాలని మరసు లాగుతుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన 18మెట్ల పడిపూజ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరైయ్యారు. ఆలయ 25వ వార్షికోత్సంలో భాగంగా మూడురోజులపాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వాహకులు కార్యక్రమంలో భాగంగా చివరి రోజు మంగళవారం జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ వీరారెడ్డి సైతం పాల్గొనడం ఎంతో విశిష్టత సంచరించుకుంది. జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్ ఇద్దరు అయ్యప్ప మాలధారణలో ఉండి స్థానిక అయ్యప్ప భక్తులకు స్వామి శరణం అంటూ పలకరిస్తుండటంతో అయ్యప్ప భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యప్పస్వామికి అభిషేకం, 18మెట్ల ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహణ అంత సంగారెడ్డి జ్యోతిరస్తు విద్య పీఠాధిపతులు శ్రీ మహేశ్వర శర్మ సిద్దాంతి అధ్వర్యంలో నిర్వహించారు. సిద్దాంతి ఇచ్చిన భక్తి సందేశాన్ని, భజన కీర్తనలను వింటూ భక్తులు ఎంతో మంత్ర ముగ్ధులయ్యారు. అయ్యప్ప పడి పూజ, 18మెట్ల విశిష్టతను సిద్దాంతి సందేశించారు. ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. భక్తిలోనే భుక్తితో పాటు విముక్తి దొరుకుతుందన్నారు. ఇంటింటా అయ్యప్పస్వామి మాలను ధరించి తరించాలని భక్తిశ్రద్దలతో మండల దీక్షలుచేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. అనంతరం 18మెట్ల పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. నలుగురు కన్య స్వాములతో కలిసి కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డిలు పడిని వెలిగించారు. అయ్యప్ప ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప శరణుగోశలతో మారుమ్రోగింది. స్థానిక ఆలయ కమిటి నిర్వాహకులను అభినందించారు. కమిటి అధ్వర్యంలో ఇంకా ఎన్నో అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి సమాజం శాంతి స్థాపన చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమిటి సభ్యులకు ఆయన సూచించారు. ఆలయ కమిటి పెద్దలు గొనె శంకర్, సుధాకర్‌గౌడ్, నాయుడు, విశ్వనాథం, పిల్లోడి సతీష్, గురు స్వాములతో పాటు పడి పూజ సన్నిదానం స్వాములు శివగౌడ్, మంతుర్ నర్సారెడ్డి, వినోద్, కరుణాకర్‌రెడ్డి, శివ, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు అందచేస్తున్న సామ్యానాయక్

ప్రతీఒక్కరూ చదువుకోవాలి : ఎస్ఐ

సంగారెడ్డి, నవంబర్ 22, ప్రభాతార్త : మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని జోగిపేట ఎస్ఐ సామ్యానాయక్ అన్నారు. మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో జోగిపేట మండలస్థాయిలో చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవటం ద్వారానే మూఢనమ్మకాలను పారదోలగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో అందోలు ఎంపిడివో సత్యనారాయణ, డాక్టర్